PRGI Reg No. TGTEL/25/A0555
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | సంపుటి : 01 | సంచిక :144 | పేజీలు : 8 | వెల రూ.5 | మంగళవారం. 09.06.2026
ఎడిటర్ : చెరుకు ఉపేందర్
Published From Rangareddy
Circulated by All Districts of Telangana and Andhra Pradesh




## బీఆర్ఎస్ శ్రేణులకు గుడ్ న్యూస్..

**కేసీఆర్ బస్సు యాత్రపై కీలక అప్‌డేట్**

ప్రభాత సూర్యుడు హైదరాబాద్:



తెలంగాణ రాజకీయం ఆసక్తిగా మారుతోంది. రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం ఇప్పటి నుంచే ప్రధాన పార్టీలు దృష్టి సారించాయి. ప్రత్యర్థులను చిత్తు చేసేందుకు ఎవరికి వారు అస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తిరిగి ప్రజాక్షేత్రంలోకి రావడంపై కీలక అప్ డేట్ వచ్చింది. తాజాగా మాజీ మంత్రి హరీశ్ రావు ఓ న్యూస్ చానల్?కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ కేసీఆర్?కు సంబంధించిన కీలక విషయాలు వెల్లడించారు. కొత్త ప్రభుత్వానికి సమయం ఇవ్వాలని ఇంత కాలం కేసీఆర్ చూశారని ఆ సమయం ముగిసిపోయిందన్నారు. ఇక మీదట కేసీఆర్ రాజకీయాల్లో యాక్టివ్?గా ఉండబోతున్నారని.. రాబోయో రోజుల్లో తెలంగాణ భవన్ కు, ప్రజా ఉద్యమాలు, జిల్లా పర్యటనలు స్లోగా పెంచుతూ ఎన్నికలకు ఎడాది ముందు 2027లో కేసీఆర్ రాష్ట్రమంతటా బస్సుయాత్ర చేయబోతున్నారని చెప్పారు. (మిగతా 3లో..)

## పరస్పర అంగీకారంతో శారీరక బంధం తప్పుకాదు

**సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు**



ఢిల్లీ: ప్రభాత సూర్యుడు

వ్యక్తిగత స్వేచ్ఛ, నైతికతకు సంబంధించి దేశ అత్యున్నత న్యాయస్థానం మరో సంచలన తీర్పును వెలువరించింది. ఇద్దరు మేజర్లు పరస్పర అంగీకారంతో శారీరక సంబంధం పెట్టుకుంటే దానిని చట్టపరంగా తప్పుగా చూడలేమని అత్యున్నత ధర్మాసనం స్పష్టం చేసింది. కేవలం వ్యక్తిగత సంబంధాల ఆధారంగా ఓ వ్యక్తి క్యారెక్టర్‌ను తప్పుబట్టలేమని, అది వారికి రాజ్యాంగం కల్పించిన హక్కు అని తేల్చి చెప్పింది. తెలంగాణకు చెందిన ఓ ట్రైనీ పోలీస్ కానిస్టేబుల్ పోస్టింగ్ వివాదంపై విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు సోమవారం కీలక ఉత్తర్వులు జారీ చేసింది.

**అసలు ఏం జరిగిందంటే..**

తెలంగాణకు చెందిన గాజుల తిరుపతి అనే వ్యక్తి ట్రైనీ పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. అయితే, 2014లో అతడు ఓ యువతితో శారీరక సంబంధం పెట్టుకున్నాడనే ఆరోపణలు వచ్చాయి. దీంతో తిరుపతి ప్రవర్తన సరిగ్గా లేదంటూ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు అతడికి పోస్టింగ్ ఇవ్వడానికి నిరాకరిస్తూ నియమక పత్రాన్ని కూడా ఇవ్వలేదు. అయితే, అభ్యర్థి తిరుపతి తనకు పోస్టింగ్ ఇవ్వాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. ఇరు పక్షాల వాదనలు విన్న ధర్మాసనం అభ్యర్థి తిరుపతికి అనుకూలంగా తీర్పునిచ్చింది. ఇద్దరు మేజర్లు తమ పరస్పర అంగీకారంతో శారీరక బంధాన్ని కలిగి ఉంటే, దానిని నేరంగా పరిగణించలేమని.. ప్రేమల్లో ఉన్న ప్రతి బంధం పెళ్లి వరకు వెళ్లకపోవచ్చని, అందులో ఏముందని కోర్టు స్పష్టం చేసింది. ఒకే ఒక్క రీజన్‌తో వ్యక్తి నడవడిక, క్యారెక్టర్‌పై నెగటివ్‌గా ముద్ర వేయలేమని..

(మిగతా 3లో..)

## రాష్ట్రవ్యాప్తంగా 12 ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు

**: మంత్రి పొన్నం ప్రభాకర్**



ప్రభాత సూర్యుడు హైదరాబాద్:

రాష్ట్ర వ్యాప్తంగా రవాణా శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యకలాపాలను మరింత విస్తృతంగా చేపట్టి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. సోమవారం సెక్రటేరియట్ లో రవాణా శాఖ అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లాల వారీగా 10 ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు, రాష్ట్ర స్థాయిలో 2 స్పెషల్ స్క్వాడ్‌లను తనిఖీలు ముమ్మరం చేయనున్నాయని ఆయన తెలిపారు. ఓవర్‌లోడింగ్ చేస్తున్న వాహనాలు, త్రైమాసిక పన్నులు చెల్లించని వాహనాలు, ఫిట్‌నెస్ లేని వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్రవ్యాప్తంగా విస్తృత తనిఖీలు చేపట్టాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘిస్తున్న వాహనాలను అవసరమైతే సీజ్ చేయాలని ఆదేశించారు.

(మిగతా 3లో..)

## యూరియా' యాప్ దేశానికే ఆదర్శం

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

ప్రభాత సూర్యుడు హైదరాబాద్:



రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రవేశపెట్టిన ఫెర్టిలైజర్ యాప్ దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నదని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఎరువుల పంపిణీలో పారదర్శకత, సమర్థత, జవాబుదారీతనాన్ని పెంపొందించడంలో ఈ యాప్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు చెప్పారు. రైతులకు అవసరమైన సమయంలో, అవసరమైన ప్రాంతంలో ఎరువులు అందుబాటులో ఉండేలా సాంకేతికతను వినియోగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ఇతర రాష్ట్రాలకు సైతం ఆదర్శంగా నిలుస్తున్నదని పేర్కొన్నారు. తెలంగాణలో విజయవంతంగా అమలవుతున్న యాప్ పనితీరును పరిశీలించిన అనంతరం, పొరుగు రాష్ట్రాలు సైతం ఇదే తరహాలో ప్రత్యేక యాప్‌లను రూపొందించే దిశగా చర్యలు చేపడుతున్నాయని మంత్రి తెలిపారు. రైతు సంక్షేమం, ఎరువుల పంపిణీలో పారదర్శకత, (మిగతా 3లో..)

## ప్రగతి భవన్‌ను హిట్లర్ బంకర్ చేసింది మీరు కాదా..?

**విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించాలి: మంత్రి సీతక్క**

ప్రభాత సూర్యుడు:ములుగు:



ఈ నెల 15 న ఎంచి నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న దృశ్య విద్యార్థినీ విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు చేసి నాణ్యమైన విద్యను, పౌష్టికాహారం అందించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. సోమవారం మంత్రి హైదరాబాద్ నుంచి సెల్ కాన్ఫరెన్స్ నిర్వహించగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా అదనపు కలెక్టర్లు సి.హెచ్.మహేందర్ జీ, ఎం.సంపత్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. (మిగతా 3లో..)

## ఎబోలా వైరస్ విజృంభణ..

**విదేశీ ప్రయాణికుల తప్పుడు అడ్రస్?లపై మంత్రి సీరియస్**

ప్రభాత సూర్యుడుహైదరాబాద్:



ఎబోలా ప్రభావిత దేశాల నుంచి వచ్చే ప్రయాణికులు తమ చిరునామా, ఫోన్ నంబర్ తదితర వివరాలను దాచి పెట్టి తప్పుడు సమాచారం ఇస్తే అలాంటి వారిపై ఎపిడెమిక్ డిసీజెస్ యాక్ట్ సహా వర్తించే చట్టాల ప్రకారం కేసులు నమోదు చేయాలని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. డెమోక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ దేశాల్లో ఎబోలా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో రాష్ట్రంలో చేపట్టిన ముందస్తు జాగ్రత్తలు, పర్యవేక్షణ చర్యలు, వివిధ శాఖల మధ్య సమన్వయం, ఎమర్జెన్సీ రెస్పాన్స్ సిస్టమ్, తదితర అంశాలపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సోమవారం సెక్రటేరియట్‌లో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా విదేశాల నుంచి వచ్చే కొంత మంది ప్రయాణికులు తమకు ఇచ్చిన అడ్రస్‌లో ఉండడం లేదని అధికారులు మంత్రి దృష్టికి తీసుకురాగా ఈ అంశంపై మంత్రి సీరియస్‌గా స్పందించారు. వాస్తవాలను దాచిపెట్టే వారిని తీవ్రంగా పరిగణించాలని, తప్పుడు సమాచారం అందించినట్లయితే చట్టపరమైన చర్యలు, కేసుల నమోదు వంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందనే విషయాన్ని శంషాబాద్ విమానాశ్రయంలోనే ప్రయాణికులకు స్పష్టంగా తెలియజేయాలని మంత్రి సూచించారు.

**శాంపిల్స్ సేకరణ, టెస్టులపై అలసత్వం వద్దు:**

అనుమానిత శాంపిల్స్ సేకరణ, టెస్టులు చేయడంలో ఎలాంటి అలసత్వం ఉండకూడదని మంత్రి ఆదేశించారు. కాంటాక్ట్ ట్రేసింగ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆరోగ్యశాఖ, జీహెచ్ఎంసీ, విమానాశ్రయ అధికారులు, పోలీసు శాఖ తదితర విభాగాల మధ్య సమన్వయాన్ని పెంచాలని మంత్రి ఆదేశించారు. విదేశీ ప్రయాణికులతో సమర్థవంతంగా కమ్యూనికేట్ చేసేందుకు ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ సహకారం తీసుకోవాలన్నారు. ఎబోలా ప్రభావిత దేశాల్లో ఎక్కువగా మాట్లాడే ఫ్రెంచ్, అరబిక్, స్వాహిలి సహా అవసరమైన విదేశీ భాషల్లో మాట్లాడగల సిబ్బందిని మూడు షిఫ్టుల్లో, (మిగతా 3లో..)



## ప్రగతి భవన్‌ను హిట్లర్ బంకర్ చేసింది మీరు కాదా..?

(మిగతా 3లో..)

## మీ బావ మరదలు పంచాయితీలోకి నన్నెందుకు లాగుతున్నావ్?..

**కవితకు ఎంపీ రఘునందన్ రావు కౌంటర్**

ప్రభాత సూర్యుడుసంగారెడ్డి:




రఘునందన్ రావు బీఆర్ఎస్, హరీశ్ రావుతో కుమ్మక్కు అయ్యారంటూ తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేసిన ఆరోపణలకు ఎంపీ రఘునందన్ రావు ఘాటుగా స్పందించారు. కవిత స్పృహలో ఉండి మాట్లాడుతున్నారా? లేకుండా మాట్లాడుతున్నారా? అపజయం ఎరుగని ఆరడుగుల బుల్లెట్టు అని మీరంతా అనుకున్న హరీశ్ రావును దుబ్బాకలో గీత గీసి మరీ ఓడించిన వాడు ఈ తెలంగాణలో ఎవరైనా ఉన్నారు అంటే అది రఘునందన్ రావేనన్నారు. మీకు మీ బావకు పడకపోతే మీ ఇద్దరు ఏమైనా చేసుకోండి. మీ బావ మరదలు పంచాయితీలోకి నన్నెందుకు లాగుతున్నారు అంటూ సీరియస్ అయ్యారు. సోమవారం సంగారెడ్డిలో మీడియాతో మాట్లాడిన రఘునందన్ రావు.. (మిగతా 3లో..)

# గిరిజన దర్బారులో దరఖాస్తులు..





భద్రాచలం 08 జూన్ ప్రభాత సూర్యుడు గిరిజన దర్బార్ లో స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి మాత్రమే గిరిజనులు దరఖాస్తులు చేసుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగాల కొరకు దరఖాస్తులు స్వీకరించబడవని, దరఖాస్తులు చేసే అర్జీ దారులు వారికి సంబంధించిన పూర్తి డాటా జిరాక్స్ ప్రతులు దరఖాస్తుతో జత చేసి సమర్పించాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. సోమ వారం ఐ టి డి ఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అధికారిక పనులపై వెళ్లి అందుబాటులో లేనందున సంబంధిత యూనిట్ ఆఫీసర్ల సమక్షంలో వివిధ మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఎక్కువ శాతం అర్జీలు పోడు భూముల సమస్యలు, పోడుపట్టాలలో పేర్లు మార్పు కొరకు, వ్యక్తిగత సమస్యలు, ట్రైకర్ రుణాలు, పట్టా భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, ఇందిరా గిరి జల వికాసము

పథకము ద్వారా బోర్లు వేయించుట కొరకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాలు ఇప్పించుట కొరకు, గురుకులాలలో ఇంటర్మీడియట్ ఐదవ తరగతి వరకు సీట్లు ఇప్పించుట కొరకు, నూతనంగా ఇసుక, మత్స్య సొసైటీలు ఏర్పాటు కొరకు, మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుట కొరకు, కిరాణా షాపులు, ఏఎన్ఎం పోస్టుల కొరకు,

గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో గిరిజనులు సమర్పించిన దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా ప్రత్యేకమైన రిజిస్టర్లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజనులకు విడతల వారీగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి సి ఆనంద్ కుమార్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఏవో సున్నం రాంబాబు, ఏ పీ ఓ పవర్ వేణు, ఎఫ్ డి సి ఉదయ్ కుమార్, పి వి టి జి అధికారి గన్యా, డి టి ఎల్ టి ఆర్ మనిధర్, జెడిఎం హరికృష్ణ, మేనేజర్ ఆదినారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ, హెచ్ ఇ వో లింగ నాయక్, గురుకులం ఏవో నాగేందర్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ పర్యవేక్షకురాలు ప్రమీల బాయ్ ఇతర శాఖల సిబ్బంది సాయి చందు, కార్తీక్, విజయ్, తదితరులు పాల్గొన్నారు...

## నూతన జిల్లా మాస్ ఎడ్యుకేషన్ & మీడియా అధికారిగా జి. మంజుల బాధ్యతల స్వీకరణ



రంగారెడ్డి -- ప్రభాత సూర్యుడు రంగారెడ్డి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో నూతన జిల్లా మాస్ ఎడ్యుకేషన్ అండ్ మీడియా అధికారిగా (డెమో) జి. మంజుల శనివారం బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఉత్తర్వుల మేరకు మహబూబ్‌నగర్ జిల్లా నుండి బదిలీపై వచ్చిన ఆమె, ఇప్పటి వరకు ఇదే స్థానంలో విధులు నిర్వహించిన కె. శ్రీనివాసులు నుండి అధికార బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ కార్యాలయ అధికారులు, సిబ్బంది నూతన అధికారిని మంజులను ఆత్మీయంగా స్వాగతించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజారోగ్య కార్యక్రమాల ప్రచారం, ఆరోగ్య అవగాహన కార్యక్రమాల నిర్వహణ, జాతీయ ఆరోగ్య పథకాల సమాచార వ్యాప్తి, మీడియా సమన్వయం వంటి కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ.. జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారిణి డాక్టర్ స్వర్ణకుమారి మార్గదర్శకత్వంలో ప్రజారోగ్య సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరవేసేందుకు కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా తల్లి-శిశు ఆరోగ్యం, టీకా కార్యక్రమాలు, అంటువ్యాధుల నియంత్రణ, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు మరియు ప్రభుత్వ ఆరోగ్య సేవలపై ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## ఔషధ నియంత్రణ అధికారిగా రేపటి నుండి బాధ్యతలు స్వీకరించనున్న అశ్విని జి

**శుభాకాంక్షలు తెలిపిన పరిమి సోమశేఖర్ నాగేశ్వరరావు మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్..**

భద్రాచలం జూన్ 8 ప్రభాత సూర్యుడు,. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా..అసిఫాబాద్ ఔషధ తనిఖీ అధికారిగా విధులు నిర్వహిస్తూ, 2025 జూన్ నెల నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు బాధ్యతలను కూడా సమర్థవంతంగా నిర్వహించిన జి. అశ్విని , రేపటి నుండి అసిఫాబాద్ బాధ్యతల నుండి రిలీవ్ అయి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఔషధ తనిఖీ అధికారిగా పూర్తిస్థాయి బాధ్యతలు చేపట్టనున్న సందర్భంగా వారికి హృదయపూర్వక అభినందనలు శుభాకాంక్షలుప్రజా ఆరోగ్య పరిరక్షణ పట్ల ఉన్న అంకితభావంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మరింత ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షిస్తున్నాము

# వరి సాగులో సరికొత్త విప్లవం

**తడి-పొడి పద్ధతితో పర్యావరణ పరిరక్షణ, బోనస్ ఆదాయం!**
**పర్యావరణాన్ని కాపాడితే నేరుగా రైతు ఖాతాల్లోకే కార్బన్ క్రెడిట్స్ నగదు బదిలీ**
**అశ్వారావుపేట రైతు వేదికలో దేశ రాజధాని వ్యవసాయ శాస్త్రవేత్తల ప్రత్యక్ష అవగాహన సదస్సు**









అశ్వారావుపేట జూన్ 9 ప్రభాత సూర్యుడు సాంప్రదాయ వరి సాగులో పెట్టుబడులు నానాటికీ పెరిగిపోతూ, సాగునీటి లభ్యత తగ్గిపోతున్న ప్రస్తుత తరుణంలో అశ్వారావుపేట మండల వరి రైతులకు సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంపై మార్గదర్శకత్వం లభించింది. చేంజ్ అలయన్స్, డి బి ఆర్ సి, మరియు వరాహ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక రైతు వేదికలో ఒక భారీ అవగాహన సదస్సును అత్యంత విజయవంతంగా నిర్వహించారు. దేశ రాజధాని ఢిల్లీ నుండి విచ్చేసిన ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్తలు ఈ సదస్సులో పాల్గొని రైతులకు ప్రత్యక్షంగా దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అశ్వారావుపేట నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ వీరభద్రరావు రైతులు పర్యావరణాన్ని కాపాడుతూ లాభసాటి వ్యవసాయంతో అభివృద్ధి చెందాలని కోరారు. ?వరి సాగులో ఏ డబ్ల్యు డి విప్లవంప్రస్తుత రోజుల్లో నీటి కొరత, విపరీతమైన విద్యుత్ ఛార్జీల భారం రైతులకు పెద్ద సవాలుగా మారాయి. వీటికి దీటైన పరిష్కారంగా గ్రీన్ ప్యాడీ ప్రాజెక్ట్ లో భాగంగా ప్రవేశపెట్టిన తడి-పొడి సాగు పద్ధతి వరి సాగులో సరికొత్త మార్పుకు నాంది పలకనుందని శాస్త్రవేత్తలు స్పష్టం చేశారు. ఈ పద్ధతిని అవలంబించడం ద్వారా వరి దిగుబడి ఏమాత్రం తగ్గకుండానే, అద్భుతమైన ప్రయోజనాలు పొందవచ్చని నిర్వాహకులు తెలిపారు. ?ఈ పద్ధతి వలన ?30 శాతం నీటి పొదుపు సాంప్రదాయ పద్ధతితో పోలిస్తే ఈ నూతన తడి-పొడి సాగు విధానంలో వరి సాగుకు అవసరమయ్యే నీటి వినియోగం దాదాపు 30 శాతం వరకు తగ్గుతుంది. సాగు నీటి వినియోగం తగ్గడం వల్ల మోటార్ల వాడకం గణనీయంగా తగ్గుతుంది. దీనివల్ల కరెంట్ బిల్లులు ఆదా అవ్వడమే కాకుండా, మోటార్ల అరుగుదల ఖర్చులు తగ్గి పెట్టుబడి భారం తగ్గుతుంది. స్థిరమైన నాణ్యమైన దిగుబడి: శాస్త్రీయ పద్ధతుల ద్వారా తక్కువ నీటితోనే నాణ్యమైన, స్థిరమైన అత్యధిక వరి దిగుబడిని సాధించవచ్చని శాస్త్రవేత్తలు నిరూపించారు. ?రైతులకు లభించనున్న కార్బన్ క్రెడిట్స్ బోనస్! ఈ ప్రాజెక్టులోని అత్యంత ఆకర్షణీయమైన అంశమన్నారు. పర్యావరణ పరిరక్షణతో కూడిన అదనపు ఆదాయం. తడి-పొడి సాగు పద్ధతి ద్వారా భూమి నుండి వాతావరణంలోకి విడుదలయ్యే ప్రమాదకర మిథేన్ ఉద్గారాలను 48 శాతం వరకు తగ్గించవచ్చు. ఇలా పర్యావరణాన్ని కాపాడుతూ వరి పండించే రైతులకు 'కార్బన్ క్రెడిట్స్' రూపంలో ప్రభుత్వం మరియు అంతర్జాతీయ సంస్థల నుండి నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లోకే అదనపు నగదు ప్రోత్సాహకం (బోనస్ ఆదాయం) అందుతుందని శాస్త్రవేత్తలు వెల్లడించారు. ?అశ్వారావుపేట మండలంలోని వరి రైతులందరూ, ముఖ్యంగా ఆధునిక వ్యవసాయం వైపు అడుగులు వేస్తూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు సాధించాలనుకునే ప్రతీ ఒక్క రైతు సోదరుడూ ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహక సంస్థలైన చేంజ్ అలయన్స్, డి.వి.ఆర్.సి మరియు వరాహ ప్రతినిధులు ఢిల్లీ వ్యవసాయ శాస్త్రవేత్త బాసబ్, ప్రతినిధులు అల్లాడి దేవకుమార్, హేమ, ఉమామహేశ్వరరావు, బాబ్జి, అఖిల్ మల్హోత్రా, ఆశిష్ లు పిలుపునిచ్చారు. రైతులు ఆధునిక సాంకేతికతను తెలుసుకొని, లాభాల బాట పట్టాలని కోరారు. ఈ బృహత్తర కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, ప్రముఖ నాయకులు చిన్నంశెట్టి సత్యనారాయణ, శీమకుర్తి వెంకటేశ్వరరావు, కరుటూరి వెంకటేశ్వరరావు, నరసింహారావు, సుమన్ పాల్గొన్నారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల నుండి వరి రైతులు, వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ నాగాంజలి, అశ్వారావుపేట మండల అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఏఈఓ సతీష్, కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ భరత్ కుమార్, ఉద్యాన శాఖ అధికారి శివ పాల్గొన్నారు. డి బి ఆర్ సి అశ్వారావుపేట, దమ్మపేట ఫీల్డ్ కోఆర్డినేటర్లు హనుమంతరావు, ఉదయరాఘవేంద్ర, గుళ్ళా రాంబాబు, వాడపల్లి రవిబాబు మరియు వందలాది మంది రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని, శాస్త్రవేత్తలను అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు..


**భద్రాచలం కలెక్టర్..**

భద్రాచలం 08 జూన్ ప్రభాత సూర్యుడు, ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకున్న ప్రజలకు సంబంధిత అధికారులు వారి సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రజలు వారికి సంబంధించిన వివిధ సమస్యల గురించి నేరుగా ప్రజావాణిలో విన్నవించుకోవాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ అన్నారు. సోమవారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ అధికారుల సమక్షంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి సంబంధిత అధికారులకు పంపుతూ దరఖాస్తుదారులు కోరిన విధంగా అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే విధంగా చర్యలతో పాటు రెవెన్యూ కు సంబంధించిన సమస్యలు వెంటనే పరిష్కరించేలా సంబంధిత అధికారులు తీసుకోవాలని ఆయన అన్నారు. ఇందులో ముఖ్యంగా రెవిన్యూ సమస్యలు, పింఛన్లు, వివిధ సంక్షేమ పథకాలతో పాటు పలు సమస్యలపై ప్రజలు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. ప్రజావాణిలో స్వీకరించిన పలు దరఖాస్తులను పరిశీలించి ఆన్లైన్ చేసి సంబంధిత డివిజన్ అధికారులకు పంపుతూ, ప్రతి ఫిర్యాదుపై సంబంధిత శాకాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ చేసి, నిర్ణీత గడువులో పరిష్కారం జరిగేలా చర్యలు చేపట్టాలని, పెండింగ్ లేకుండా చూసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం తాసిల్దార్ తోట రవికుమార్, డిఎల్పిఓ సుధీర్, డీఏవో భగవాన్ రెడ్డి, ఆర్ అండ్ బి డి ఈ సతీష్ భద్రాచలం డివిజన్ పరిధిలోని వివిధ శాఖల డివిజనల్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆన్‌లైన్ ఫార్మసీలతో అనుబంధంగా ఉన్న 166 మెడికల్ షాపులను డీసీఏ తనిఖీ చేసింది; 41 షాపులకు షో కాజ్ నోటీసులు జారీ చేసింది..

భద్రాచలం జూన్ 8 ప్రభాత సూర్యుడు తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డీసీఏ), 1940 నాటి డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం దాని కింద రూపొందించిన నిబంధనలను పాటిస్తున్నారో లేదో తనిఖీ చేయడానికి, ఆన్‌లైన్ ఫార్మసీలతో అనుబంధంగా ఉన్న మెడికల్ షాపులను లక్ష్యంగా చేసుకుని జూన్ 6, 2026న రాష్ట్రవ్యాప్తంగా ఒక ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహించింది. రాష్ట్రవ్యాప్త తనిఖీల సందర్భంగా, అధికారులు మొత్తం 166 మెడికల్ షాపులను తనిఖీ చేశారు. వీటిలో ఆన్‌లైన్ ఫార్మసీ ఆపరేటర్లు వారి నెట్‌వర్క్ భాగస్వామ్య ఫార్మసీల లైసెన్స్ పొందిన ప్రాంగణాలతో కూడిన ఆన్‌లైన్ మందుల డెలివరీ సేవలతో అనుబంధంగా ఉన్న 159 షాపులు, అలాగే ఆన్‌లైన్ దీ2దీ ప్లాట్‌ఫారమ్‌లతో అనుబంధంగా ఉన్న 7 షాపులు ఉన్నాయి. తనిఖీలలో అనేక నియంత్రణ ఉల్లంఘనలు బయటపడ్డాయి. వాటిలో మందుల అమ్మకాల బిల్లులను నిర్వహించకపోవడం సమర్పించకపోవడం, ప్రిస్క్రిప్షన్ డ్రగ్ రిజిస్టర్లు షెడ్యూల్ ఎ1 డ్రగ్ రిజిస్టర్లను నిర్వహించకపోవడం, కొనుగోలు ఇన్వాయిస్‌లను సమర్పించకపోవడం, రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్లు జారీ చేసిన చెల్లుబాటు అయ్యే ప్రిస్క్రిప్షన్లు లేకుండా మందులను పంపిణీ చేయడం, రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్ పర్యవేక్షణ లేకుండా మందులను అమ్మడం, అమ్మకాలు, కొనుగోలు రికార్డులను సరిగ్గా నిర్వహించకపోవడం వంటివి ఉన్నాయి. కనుగొన్న ఉల్లంఘనల ఆధారంగా, రాష్ట్రవ్యాప్తంగా 41 మెడికల్ షాపులకు డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (ఐజూా) షో కాజ్ నోటీసులు జారీ చేసింది. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్, 1940లోని నిబంధనలు మరియు దాని కింద రూపొందించిన నియమాల ప్రకారం ఉల్లంఘనదారులపై తదుపరి చర్యలు ప్రారంభించబడతాయి. ఆన్‌లైన్ ఫార్మస ప్లాట్‌ఫారమ్‌లతో అనుబంధంగా ఉన్న వాటితో సహా అన్ని మెడికల్ షాపులకు చట్టబద్ధమైన అవసరాలను ఖచ్చితంగా పాటించడం తప్పనిసరి అని డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ పునరుద్ఘాటించింది. నిర్దేశించిన నిబంధనల నుండి ఏమాత్రం విచలనం జరిగినా చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోబడతాయి. ప్రజారోగ్యాన్ని పరిరక్షించడానికి, బాధ్యతాయుతంగా మందుల పంపిణీని నిర్ధారించడానికి, మరియు ఫార్మాస్యూటికల్ సరఫరా గొలుసులో నిబంధనల పాటించడాన్ని ప్రోత్సహించడానికి తెలంగాణ వ్యాప్తంగా ఇటువంటి అమలు చర్యలు కొనసాగుతాయని డీసీఏ పేర్కొంది..



## అరవ పెరిమిడి గ్రామంలో శ్రీ పోలేరమ్మ బోనాల ఉత్సవాల నిర్వహణ పోస్టర్ను ఎం వి రావు ఫౌండేషన్ కార్యాలయంలో ఆవిష్కరణ

కోట. ప్రభాత సూర్యుడు అరవ పెరిమిడి తల్లి బోనాల ఉత్సవాలు నిర్వహణ పోస్టర్ను చెందోడు గ్రామంలో ఎం వి రావు ఫౌండేషన్ లీలామోహన్ కృష్ణ కార్యదర్శి ఎం విజయలక్ష్మి 30వ తేదీ మంగళవారం తెలంగాణ ఒగ్గు పూజారుల కథలు, పోతురాజుల కార్యక్రమం జరుగుతుందని దీనికి చంద్రుడిలో ఆవిష్కరించారు. అదేవిధంగా స్పెషలిస్ట్ జోగిని రాజేశ్వరి కి ఎం వి రావు సత్కారం నిర్వహించారు. జోగిని రాజేశ్వరి కి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అరవ వ్యవస్థాపకులు జమ్మల రమణయ్య, రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మరియు జోగిని రాజేశ్వరి బృందం, అరవ



గ్రామంలో నిర్వహించే శ్రీ శ్రీ పోలేరమ్మ ఆలయ నిర్వహకులు కోట మండలం కార్యాలయం వద్ద ఫౌండేషన్ చైర్మన్ చేతుల మీదుగా ఆవిష్కరించేశారు. జూన్ సాంప్రదాయ జోగిని మాతల బోనాలు, విన్యాసాలతో అమ్మవారి ఊరేగింపు అవసరమైన పోస్టర్ను సోమవారం తెలంగాణ సాంప్రదాయ బోనం ఫౌండేషన్ సోమవారం ఆత్మీయ షీల్డ్ ప్రశంసా పత్రంతో ఘనంగా పిరమిడ్ పోలేరమ్మ తల్లి దేవస్థాన యూట్యూబ్ ఆర్టిస్ట్ పల్లె ప్రవీణ్ ఎంవి మోహన్ కృష్ణ కార్యదర్శి ఎం విజయలక్ష్మి పిరమిడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ శ్రేణులకు గుడ్ న్యూస్..

(మొదటి పేజీ తరువాయి)

**కూటమిగా వస్తే మా నెత్తిన పాలు పోసినట్లే:**
తెలంగాణలో బీజేపీ, జనసేన, టీడీటీ కూటమి ఏర్పడితే మా నెత్తిన పాలు పోయడమే అవుతుందని హరీశ్ రావు అన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా వార్ వన్ సైడ్ అయ్యేందుకు ఈ కూటమి ఉపయోగపడుతుందన్నారు. ఇది బీఆర్ఎస్?కు మేలు జరుగుతుందన్నారు. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీల పరిస్థితి భిన్నంగా ఉందని జాతీయపార్టీలతో పొత్తు లేకుండా వెళ్లిన పార్టీ పరిస్థితిలు భిన్నంగా ఉన్నాయన్నారు. కవితతో విభేదాలు, టీఆర్ఎస్ పార్టీ ప్రభావంపై హరీశ్ రావు స్పందించడానికి నిరాకరించారు.

# పరస్పర అంగీకారంతో శారీరక బంధం తప్పుకాదు

(మొదటి పేజీ తరువాయి)

నైతికత, చట్టం వేర్వేరని, వ్యక్తిగత ఇష్టాయిష్టాలు ఉద్యోగ అర్హతలను శాసించలేవని ధర్మాసనం అభిప్రాయపడింది.

**పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డుకు స్పష్టమైన ఆదేశాలు..**
వాదనల అనంతరం సుప్రీంకోర్టు గాజుల తిరుపతికి తక్షణమే పోస్టింగ్ ఉత్తర్వులు జారీ చేయాలని పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డును ఆదేశించింది. అదేవిధంగా భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని పోలీస్ రిక్రూట్‌మెంట్ తరఫు న్యాయవాదికి ధర్మాసనం చీవాట్లు పెట్టింది. తిరుపతి కేసులో తాజాగా వెలువడిన చారిత్రాత్మక తీర్పుతో దేశవ్యాప్తంగా క్యారెక్టర్ వెరిఫికేషన్ నిబంధనలపై సరికొత్త డిబేట్ మొదలైంది. కీలక ఉత్తర్వులు జారీ చేసింది.

# రాష్ట్రవ్యాప్తంగా 12 ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు

(మొదటి పేజీ తరువాయి)

చెక్‌పోస్టులు రద్దు చేసిన సమయంలో ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను బలోపేతం చేస్తామని ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సిబ్బందిని మరింత సమర్థవంతంగా వినియోగించి తనిఖీలను పెంచాలని సూచించారు.

**విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం**
విద్యార్థులను తరలించే స్కూల్ బస్సులు, మినీ వ్యాన్‌లకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలని... విద్యార్థుల భద్రతే తమకు అత్యంత ప్రాధాన్యమని మంత్రి స్పష్టం చేశారు. అనుమతించిన సామర్థ్యానికి మించి విద్యార్థులను తరలిస్తున్నట్లు గుర్తిస్తే సంబంధిత వాహనాలను సీజ్ చేయాలని ఆదేశించారు. ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులు నడుపుతున్న విద్యాసంస్థల యాజమాన్యాలపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వాహనాలు రాష్ట్రంలో పన్నులు చెల్లించకుండా తిరుగుతున్న అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. త్రైమాసిక పన్నులు చెల్లించని వాహన యజమానులపై భారీ జరిమానాలు విధించడంతో పాటు అవసరమైతే వాహనాలను సీజ్ చేయాలని పేర్కొన్నారు. అలాగే ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని స్లీపర్ బస్సుల్లో నిబంధనల ఉల్లంఘనలను ఏమాత్రం ఉపేక్షించవద్దని, ఉల్లంఘనలు గుర్తించిన వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. సమీక్షా సమావేశంలో స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, అడిషనల్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ రమేష్, జెటిసి చంద్రశేఖర్ గౌడ్, డిటిసి రవీందర్ కుమార్, వెంకట రమణ, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యూరియా' యాప్ దేశానికే ఆదర్శం

(మొదటి పేజీ తరువాయి)

స్టాక్ నిర్వహణ వంటి అంశాల్లో తెలంగాణ నమూనా దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిందన్నారు. ఈ యాప్‌నకు ఇప్పటికే కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ ప్రశంసలు లభించాయని తెలిపారు. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా యాప్ ఆధారిత ఎరువుల పంపిణీ వ్యవస్థను విస్తరించేందుకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ సైతం ప్రయత్నాలు చేస్తున్నదని, ఈ వానాకాలం నుండి పలు రాష్ట్రాల్లోని పైలెట్ జిల్లాల్లో కేంద్ర ఎరువుల యాప్ ఎఫ్ఎస్ఏఎస్ (ఫర్టిలైజర్స్ స్కేల్స్ అప్లికేషన్ సిస్టం) అమలుచేసేందుకు నిర్ణయం తీసుకుందన్నారు. జిల్లాల వారీగా డీలర్ల స్టాక్ నిర్ధారణకు షెడ్యూలింగ్ వ్యవస్థ, మండల మ్యాపింగ్ సదుపాయం, మీ సేవ కేంద్రాల ద్వారా, టెలిఫోన్ ద్వారా ఎరువుల బుకింగ్ విధానం, రైతుల సందేహాల నివృత్తి కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ వంటి సౌకర్యాలను అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. ఈ యాప్ ద్వారా రైతులు తమ ప్రాంతంలోని డీలర్ల వద్ద అందుబాటులో ఉన్న ఎరువుల నిల్వలను ముందుగానే తెలుసుకునే అవకాశం కల్పించామని మంత్రి వివరించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన యూరియా సరఫరా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఏప్రిల్, మే, జూన్ నెలలకు నెలకు 2 లక్షల మెట్రిక్ టన్నుల చొప్పున మొత్తం 6 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి కేటాయించాలని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాకు పలుమార్లు లేఖలు రాశామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిరంతర ప్రయత్నాల ఫలితంగా ఇప్పటివరకు 3.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరిందన్నారు. మిగిలిన యూరియా కూడా సకాలంలో రాష్ట్రానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎరువుల సంస్థలతో నిరంతరం సమన్వయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రత్యేకంగా ఒక నోడల్ అధికారిని నియమించామని చెప్పారు. అదేవిధంగా పోర్టులకు చేరిన యూరియా నిల్వలను రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు త్వరితగతిన తరలించేందుకు ప్రత్యేక అధికారిని నియమించామని తెలిపారు. రైతులకు మేలు జరిగే ప్రతి కార్యక్రమాన్ని అడ్డుకునే ప్రయత్నం చేయడం, అపోహలు సృష్టించడం, ప్రజలను తప్పుదోవ పట్టించడం ప్రతిపక్షాల వైఖరిగా మారిందన్నారు.

# ఎబోలా వైరస్ విజృంభణ..

(మొదటి పేజీ తరువాయి)

24 గంటలపాటు విమానాశ్రయంలో అందుబాటులో ఉంచి పర్యవేక్షణ, సమాచార సేకరణ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. రాష్ట్రంలో ఎబోలా వ్యాధి నివారణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు. పరిస్థితిని ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోందని, కేంద్ర ఆరోగ్యశాఖ, ఐసీఎంఆర్ మార్గదర్శకాల ప్రకారం అప్రమత్తంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. ప్రజలు అపోహలను నమ్మకుండా అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని సూచించారు.

**రెండోసారి నెగిటివ్ వస్తేనే డిశ్చార్జ్:**
ఎబోలా ప్రభావిత దేశాల నుంచి రాష్ట్రానికి వచ్చే దేశ, విదేశీ ప్రయాణికులపై ప్రత్యేక నిఘా కొనసాగుతున్నట్లు ఈ సందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు. శంషాబాద్ విమానాశ్రయంలో అమలులో ఉన్న స్క్రీనింగ్, సర్వైలెన్స్ వ్యవస్థలను మరింత బలోపేతం చేశామని తెలిపారు. ప్రభావిత దేశాల నుంచి వచ్చిన ప్రయాణికుల వివరాలను సేకరించి, వారి ఆరోగ్య పరిస్థితిని 21 రోజుల పాటు నిరంతరం పర్యవేక్షిస్తున్నామని వివరించారు. అనుమానిత లక్షణాలు కనిపించిన వారిని వెంటనే గుర్తించి, గాంధీ హాస్పిటల్‌లో ఐసోలేషన్‌లో ఉంచుతున్నామని, ఇప్పటివరకూ ఇద్దరు అనుమానితులను గాంధీలో ఐసోలేషన్‌లో ఉంచి, వారి సాంపిల్స్‌ను టెస్టుల కోసం పూణేలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపించినట్లు తెలిపారు. అక్కడ చేసిన టెస్టుల్లో వారి ఇద్దరికీ వైరస్ నెగిటివ్ వచ్చిందని మంత్రికి వివరించారు. ఐసీఎంఆర్ సూచన మేరకు వారి సాంపిల్స్‌ను మరోసారి సేకరించి టెస్టుల కోసం పూణేలోని ఎన్ఐవీకి పంపించామని చెప్పారు. రెండోసారి నెగిటివ్ వస్తే, వారిని ఐసోలేషన్‌లో నుండి డిశ్చార్జ్ చేస్తామన్నారు. ఆరోగ్యశాఖకు అవసరమైన సహకారం అందించాలని సీసీఎంబీ డైరెక్టర్‌ను మంత్రి కోరారు. ఐసీఎంఆర్ నుంచి ఎబోలా టెస్టింగ్ కిట్లు వచ్చాయని, టెస్టులు చేయడం ప్రారంభించామని సీసీఎంబీ డైరెక్టర్, డాక్టర్ వినయ్ నందికూరి తెలిపారు. సాంపిల్ వచ్చిన వెంటనే టెస్టులు చేసి, ఆరోగ్యశాఖ అధికారులకు సమాచారం ఇస్తామని ఆయన వివరించారు.

# ప్రగతి భవన్‌ను హిట్లర్ బంకర్ చేసింది మీరు కాదా..?

ప్రభాత సూర్యుడు హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ది హిందూ హడిల్' కాన్ క్లేవ్?లో ఏ ఉద్దేశంతో మాట్లాడారో పూర్తిగా వినకుండా కేవలం ఒక పదాన్ని పట్టుకుని కొందరు బీఆర్ఎస్ నేతలు రాజకీయం చేయడం అత్యంత సిగ్గుచేటు అని మంత్రి శ్రీధర్ బాబు మండిపడ్డారు. అంబేద్కర్, గాంధీజీల గురించి కేటీఆర్ మాట్లాడటం ఈ శతాబ్దపు అతిపెద్ద జోక్ అని అన్నారు. హిట్లర్ స్ఫూర్తితో హైడ్రా తీసుకువచ్చామన్న సీఎం వ్యాఖ్యలను కేటీఆర్ విమర్శించిన సంగతి తెలిసిందే. సోమవారం సీఎల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మంత్రి శ్రీధర్ బాబు కేటీఆర్ విమర్శలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఆ సదస్సులో సీఎం మాట్లాడిన పరిపాలనా తత్వశాస్త్రం, పరిపాలనా లోతును అర్థం చేసుకునే కనీస మేధో పరిపక్వత వారికి లేదన్నారు. సీఎం ప్రస్తావించింది కేవలం పనుల అమలు వేగం, నిర్ణయాత్మకత గురించి మాత్రమే తప్ప... హిట్లర్ హింసా సిద్ధాంతాలను కాదన్నారు. హైదరాబాద్‌లోని చెరువులు, కుంటలను కబ్జాదారుల నుంచి కాపాడాలంటే ఆ మాత్రం ఉక్కు సంకల్పం ఉండాలనే ఉద్దేశంతోనే 'హిట్లర్' గురించి సీఎం చెప్పారని క్లారిటీ ఇచ్చారు.

**ప్రభుత్వం మీద బురద జల్లడమే పనిగా..**
'తాపీ మేస్త్రీకి తలపోటు వస్తే... గోడ కూల్చినట్టుంది' అన్న చందంగా కేటీఆర్ వ్యవహార శైలి ఉందని శ్రీధర్ బాబు విమర్శించారు. అక్కడ చర్చ జరిగిన సందర్భం ఏంటో తెలియదు, ఆ సదస్సు సారాంశం ఏంటో తెలియదు. కానీ.. 'హిట్లర్' అనే ఒక పదాన్ని పట్టుకుని ప్రభుత్వం మీద బురద జల్లడమే పనిగా పెట్టుకున్నారని దుయ్యబట్టారు. హైడ్రా స్పీడ్ కు కబ్జాదారుల గుండెల్లో పుడుతున్న వణుకు చూసి తట్టుకోలేక, ఎక్కడ ఏడ్వాలో తెలియక ఈ 'హిట్లర్' ముసుగు వేసుకుని కొందరు దొంగ ఏడుపులు ఏడుస్తున్నారని ఎద్దేవా చేశారు.

**'హిట్లర్ బంకర్' లా మార్చినప్పుడు ఎక్కడిపోయావ్?:**
పదేళ్ల పాటు సచివాలయానికి రాకుండా ప్రగతి భవన్‌కు ఇనుప కంచెలు వేసి సామాన్య జనానికి ఎంట్రీ లేకుండా ఒక 'హిట్లర్ బంకర్' లాగా దాన్ని మార్చి పాలించినప్పుడు మీ రాజ్యాంగ స్ఫూర్తి ఎక్కడికి పోయింది? అని కేటీఆర్?ను ప్రశ్నించారు. ప్రగతి భవన్ చుట్టూ ఇనుప కంచెలు వేసి, సామాన్య ప్రజలను రానివ్వకుండా పాలించిన మీదా గాంధీ మార్గం? ఇందిరా పార్క్ వద్ద 'ధర్నా చౌక్'ను ఎత్తేసి ప్రజాస్వామ్య గొంతు నొక్కిన మీరా ప్రజాస్వామ్యం గురించి మాట్లాడేది?, ప్రత్యర్థులపై, సొంత పార్టీ నేతలపై ఫోన్ ట్యాపింగ్‌లు చేయించి నిఘా పెట్టిన మీదా ప్రజాస్వామ్యం? అని ప్రశ్నించారు. తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ సార్ ఆశయాల ప్రకారం నీళ్లు, నిధులు, నియామకాలు జరిగాయా... నియామకాలు కేవలం మీ కుటుంబానికే జరిగాయి తప్ప.. నిరుద్యోగులకేమైనా లాభం జరిగిందా? అని నిలదీశారు.

**గాంధీ చేతులు కట్టుకు కూర్చోమనలేదు:**
టీజీపీఎస్సీ పేపర్లను పప్పు బఠానీల్లా మార్కెట్లో అమ్మకానికి పెట్టి లక్షలాది నిరుద్యోగులకు అన్యాయం చేసింది మీరు కాదా? తప్పులన్నీ మీరు చేసి వాటిని సరిచేస్తున్న మాపై నిందలు వేస్తున్నారా కేటీఆర్? అని ప్రశ్నించారు. ఇలాంటి కబుర్లు చెప్తే బీఆర్ఎస్ కార్యకర్తలు వింటారు. కానీ ముసుగు వేసుకొని దొంగ ఏడుపులు ఏడుస్తున్నారని తెలంగాణ ప్రజలు నవ్వుకుంటారనే కనీస సోయి లేదా కేటీఆర్ అని మండిపడ్డారు. మహాత్మా గాంధీ 'అహింస' అన్నారే తప్ప దొంగతనాలు, కబ్జాలు జరుగుతుంటే చేతులు కట్టుకుని కూర్చోమనలేదన్నారు. చట్టాన్ని అమలు చేయడంలో చూపించే కఠినత్వాన్ని ఫాసిజం అనడం వారి అజ్ఞానానికి నిదర్శనం అన్నారు. హైడ్రా చట్టపరిధిలోనే పనిచేస్తోందని, అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగం ప్రకారమే నోటీసులు ఇస్తోందన్నారు. కాకపోతే గతంలో లాగా కబ్జాదారులకు కొమ్ము కాయకుండా, వారితో కుమ్మక్కు అవ్వకుండా... ఉక్కు సంకల్పంతో ముందుకు వెళ్తోందిన్నారు. ఈ మార్పు తెలంగాణకు అవసరం అని దీన్ని ప్రతి మేధావి, ప్రతి సామాన్యుడూ స్వాగతిస్తున్నారని చెప్పారు.

**అది కాంగ్రెస్ డీఎన్ఏలోనే లేదు:**
కాంగ్రెస్ పార్టీ హిట్లర్ క్రూరత్వాన్ని, హింసాత్మక ఫాసిజాన్ని ఎప్పటికీ సమర్థించదని అది మా డీఎన్ఏలోనే లేదన్నారు. తెలంగాణ సమాజం ఎవరి అహంకారంపై తిరగబడి.. ఎవరిని గద్దె దించి ప్రతిపక్షంలో కూర్చోబెట్టిందో, అసెంబ్లీ, లోక్‌సభ, గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల ఫలితాలే నిదర్శనం అన్నారు. అహంకారంతో ఊగిపోయిన మిమ్మల్ని ప్రజలు ప్రతిపక్షంలో కూర్చోబెట్టారని, ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించాలన్నారు. ప్రభుత్వం చేసే మంచి పనులకు సహకరించాలి తప్ప ఇలాంటి చిల్లర కామెంట్స్ తో 'డైవర్షన్ పాలిటిక్స్' చేయొద్దని కేటీఆర్‌కు సూచించారు.

# పగతి భవన్‌ను హిట్లర్ బంకర్ చేసింది మీరు కాదా..?

(మొదటి పేజీ తరువాయి)

భోజనశాలలు, మరుగుదొడ్లు, తాగునీటి ట్యాంకులను పూర్తిస్థాయిలో శుభ్రపరచాలని సూచించారు. వర్షాకాలం దృష్ట్యా పాఠశాల ఆవరణలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, దోమల నివారణ కోసం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.

**"నమస్కారం- మన సంస్కారం"**
అధికారులు వసతి గృహాలు, పాఠశాలలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు, సామాజిక సేవా, సంస్కృతి, సంప్రదాయాలు, మంచి అలవాట్లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వివరించారు. "నమస్కారం - మన సంస్కారం" అనే భావనను విద్యార్థుల్లో పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పదో తరగతి ఫలితాల్లో ములుగు జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవడానికి కృషి చేసిన జిల్లా యంత్రాంగం, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పాఠశాలల్లో వైద్య శిబిరాలు, పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో డీఆర్ఓ రవి కుమార్, ఆర్డీవో కృష్ణవేణి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### మీ బావ మరదలు


# పంచాయితీలోకి నన్నెందుకు లాగుతున్నావ్?..

(మొదటి పేజీ తరువాయి)

**చెల్లె అంటూనే సెటైర్లు:**
కవితను విమర్శించాలంటే ఆమెకు ఏ హోదా ఉందని విమర్శించాలన్నారు. కవిత ఎమైనా ఎమ్మెల్యేనా? ఎంపీనా? మంత్రినా? అని ప్రశ్నించారు. రఘునందన్ రావు పటాన్?చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డితో కలిసి ములాఖత్ అయి రాజకీయాలు చేస్తున్నాడని విమర్శించారు. మరి నువ్వు ఎవరితో కలిసి రాజకీయాలు చేస్తున్నావ్ చెల్లే?. నీ రాజకీయం ఏంది? టీఆర్ఎస్ పార్టీకి డబ్బులు ఎక్కడివి అని ప్రశ్నించారు. భాష మర్యాదగా ఉంటే మేము కూడా మర్యాదగా మాట్లాడుతామన్నారు. అన్నింటికీ రఘునందన్ రావు నోరు వేసుకొని పడిపోతాడని అంటున్నావ్.. బరాబర్ అరుస్తాం. ఇలా అరిసి అరిసి తెలంగాణ తెచ్చాం. లాలూచీ అనే పదానికి ఏదైనా అర్థం ఉంటే అది మీకు, మీ కుటుంబానికి వర్తిస్తుందన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండగా ఉమ్మడి మెదక్ జిల్లాకు ఏం చేశారో చర్చకు సిద్ధమా అన్నారు. మీతో మీ కుటుంబంతో లాలూచీ రాజకీయాలు చేయాల్సిన అవసరం తనకు లేదన్నారు. కావాలనే రఘునందన్ రావు నోట్లో నోరు పెట్టి ఏదో ఒకటి మాట్లాడి వార్తల్లో ఉండాలనుకుంటే అది జరగదన్నారు. మళ్లీ నా గురించి ఇలాగే మాట్లాడితే ఈట్ కా జవాబ్ పత్తర్ సే దేంగే అన్నట్లు ఉంటుందన్నారు. నిన్న మాట్లాడిన మాటలను వదిలేస్తే ఇట్లే రోజు ఏది పడితే అది మాట్లాడుతావ్ కాబట్టి నీ నోరు మూయించడానికే నేను ఇవాళ మాట్లాడుతున్నానన్నారు. మరోసారి సంగారెడ్డికి వచ్చి రఘునందన్ రావుపై మాట్లాడితే బంజారాహిల్స్ లోని మీ ఇంటి గేటుముందుకు వచ్చి మైక్ పెట్టి మరీ మాట్లాడుతానన్నారు.

# వీబీజీ-రామ్‌జీ చట్టంతో జరిగే నష్టాన్ని భర్తి చేసే విధంగా చర్యలు

: మంత్రి సీతక్క



ప్రభాత సూర్యుడు హైదరాబాద్: జులై 1 నుంచి కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వీబీజీ-రామ్‌జీ చట్టం అమలులోకి వచ్చే నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అనుసరించాల్సిన వ్యూహం, రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణకు అందుబాటులో ఉన్న ప్రత్యామ్నాయాలపై విస్తృతంగా సమాలోచనలు ప్రారంభించింది. ఈ మేరకు సోమవారం సచివాలయంలో గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, గ్రామీణ పేదల ఉపాధి, జీవనోపాధి ప్రయోజనాలకు ఎలాంటి భంగం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. తెలంగాణలో లక్షలాది గ్రామీణ కుటుంబాలకు ఉపాధి హామీ పథకం జీవనాధారంగా మారిందని, కార్మికుల ప్రయోజనాలకు భంగం కలిగించే ఏ నిర్ణయాన్నీ రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించబోదని స్పష్టం చేశారు. కర్ణాటక, కేరళ, జార్ఖండ్ రాష్ట్రాలు వీబీ జీ రామ్‌జీ చట్టంపై అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని మంత్రి సీతక్క అధికారులకు సూచించారు. ముఖ్యంగా గ్రామీణ ఉపాధి హక్కు, రాష్ట్రాల ఆర్థిక భారం, సమాఖ్య స్ఫూర్తికి సంబంధించిన అంశాలపై ఆయా రాష్ట్రాల అభిప్రాయాలు, చర్యలను పరిశీలించాలని ఆదేశించారు.

**గ్రామీణ కుటుంబాలు నష్టపోకుండా చర్యలు:**
గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించడం ప్రభుత్వ బాధ్యత. ఉపాధి హక్కును కాపాడటం మా కర్తవ్యం. కొత్త చట్టం అమలుతో తెలంగాణ కార్మికులు, రైతులు, గ్రామీణ కుటుంబాలు నష్టపోకుండా ఉండేలా అన్ని కోణాల్లో అధ్యయనం చేస్తున్నాం. కొత్త చట్టంతో జరిగే నష్టాన్ని భర్తి చేసే విధంగా చర్యలు చేపడతామని మంత్రి పేర్కొన్నారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమై అన్ని అంశాలపై సమగ్రంగా చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈవీబీజీ రామ్‌జీ చట్టం లోని ప్రధాన నిబంధనలు, వాటి ప్రభావం, రాష్ట్ర ప్రభుత్వంపై పడే అదనపు ఆర్థిక భారం, గ్రామీణ ఉపాధిపై ప్రభావం తదితర అంశాలను అధికారులు ఈ సందర్భంగా మంత్రికి వివరించారు.

**తెలంగాణపై ప్రభావం:**
ప్రస్తుతం అమలులో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో పోలిస్తే, కొత్త చట్టంలో వ్యవసాయ సీజన్‌లలో 60 రోజుల పాటు ఉపాధి పనులకు విరామం ఇవ్వాల్సి ఉండటం, రాష్ట్రాలకు ముందుగా నిర్ణయించిన నిర్ణీత నిధుల కేటాయింపు విధానం అమలు చేయడం, కేంద్ర రాష్ట్ర వ్యయ భాగస్వామ్యాన్ని 60:40 నిష్పత్తికి మార్చడం వంటి అంశాలు తెలంగాణపై ప్రభావం చూపే అవకాశం ఉందని సమావేశంలో చర్చించారు. గ్రామీణ కార్మికులకు డిమాండ్ మేరకు ఏడాది పొడవునా ఉపాధి కల్పించే విధానాన్ని కొనసాగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉన్న ప్రత్యామ్నాయాలను కూడా అధికారులు వివరించారు. అవసరమైతే రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక ఉపాధి హామీ చట్టాన్ని తీసుకురావడం, కేంద్రం నిర్ణయించే నార్మేటివ్ కేటాయింపులకు మించి అవసరమయ్యే వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించే అవకాశాలు, కేంద్ర రాష్ట్ర నిధుల భాగస్వామ్య విధానంలో మార్పులు కోరడం వంటి అంశాలు చర్చకు వచ్చాయి.



# బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ క్లాష్:

షారుఖ్ 'కింగ్' వర్సెస్ యష్ 'టాక్సిక్' భారతీయ చలనచిత్ర పరిశ్రమలో పాన్-ఇండియా సినిమాల ట్రెండ్



పెరిగినప్పటి నుండి భారీ చిత్రాల మధ్య బాక్సాఫీస్ పోటీ మరింత రసవత్తరంగా మారింది. భారతీయ చలనచిత్ర పరిశ్రమలో పాన్-ఇండియా సినిమాల ట్రెండ్ పెరిగినప్పటి నుండి భారీ చిత్రాల మధ్య బాక్సాఫీస్ పోటీ మరింత రసవత్తరంగా మారింది. తాజాగా సినీ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం... త్వరలోనే ఇండియన్ సినిమా హిస్టరీలోనే వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ క్లాష్‌కు తెరలేవబోతోంది. బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ కింగ్, శాండల్‌వుడ్ రాకింగ్ స్టార్ యష్ నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం –టాక్సిక్– ఒకే విడుదల తేదీని లక్ష్యంగా చేసుకున్నట్లు ఇండస్ట్రీలో గట్టిగా వినిపిస్తోంది. ఈ ఇద్దరు పెద్ద హీరోల చిత్రాలు ఒకే సమయంలో పోటీ పడితే అది ఇటీవల కాలంలోనే అతిపెద్ద బాలీవుడ్ వర్సెస్ సౌత్ సినిమా యుద్ధంగా మారడం ఖాయం. ఈ ఇద్దరు అగ్ర కథానాయకుల చిత్రాల మధ్య బాక్సాఫీస్ క్లాష్ అనగానే సినీ ప్రియులకు గత జ్ఞాపకాలు గుర్తొస్తున్నాయి. గతంలో కూడా వీరిద్దరి సినిమాలు బాక్సాఫీస్ వద్ద తలపడ్డాయి. 2018 డిసెంబర్‌లో షారుఖ్ ఖాన్ భారీ బడ్జెట్ చిత్రం –జీరో– విడుదలైన సమయంలోనే యష్ నటించిన కన్నడ సంచలనం –కేజీఎఫ్: చాప్టర్ 1– కూడా థియేటర్లలోకి వచ్చింది. ఆ సమయంలో బాలీవుడ్ మార్కెట్‌లో సైతం షారుఖ్ చిత్రానికి గట్టి పోటీ ఇస్తూ వసూళ్ల పరంగా –కేజీఎఫ్– స్పష్టమైన ఆధిక్యతను ప్రదర్శించి ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యపరిచింది. ఆనాటి క్లాష్‌లో యష్ నార్త్ బెల్ట్‌లో తిరుగులేని క్రేజ్ సొంతం చేసుకోగా షారుఖ్ ఖాన్ జీరో డిజాస్టరైంది. అయితే ఆ తర్వాత పఠాన్, జవాన్, డంకీ చిత్రాలతో షారుఖ్ ఖాన్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టించి మళ్లీ తన పూర్వ వైభవాన్ని కింగ్ హోదాను చాటుకున్నారు. మరోవైపు –కేజీఎఫ్ 2– తో యష్ గ్లోబల్ స్థాయిలో తన మార్కెట్‌ను ఊహించని రేంజుకు తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు వీరిద్దరూ తమ సరికొత్త ప్రాజెక్టులైన కింగ్ – టాక్సిక్ చిత్రాలతో తలపడనుండటం సహజంగానే అటు అభిమానుల్లో, ఇటు వ్యాపార వర్గాల్లో అత్యంత ఆసక్తిని రేకెత్తిస్తోంది. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కిన –టాక్సిక్– చిత్రంపై ఇప్పటికే దేశవ్యాప్తంగా భారీ అంచనాలు ఉన్నాయి. ఇదొక పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామాగా ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో రూపుదిద్దుకుంటోంది.

# రూట్ మార్చిన సీనియర్లు వయసుకు తగ్గ పాత్రలకే జై!

టాలీవుడ్‌లో ఒకప్పుడు సీనియర్ హీరోలు అంటే కమర్షియల్ ఫార్ములా చిత్రాలకే పరిమితం అయ్యేవారు. టాలీవుడ్‌లో ఒకప్పుడు సీనియర్ హీరోలు అంటే కమర్షియల్ ఫార్ములా చిత్రాలకే పరిమితం అయ్యేవారు. వయసు పెరుగుతున్నా? తెరపై తాము ఇంకా కుర్రాళ్లమే అని నిరూపించుకోవడానికి యంగ్ హీరోయిన్లతో డ్యూయెట్లు పాడటం.. రొటీన్ ఫైట్లతోనే కనిపించేవారు. అయితే మారుతున్న కాలంతో పాటు ప్రేక్షకుల



అభిరుచుల్లోనూ మార్పు వచ్చింది. ఇది గమనించిన పరిశ్రమలోని సీనియర్ స్టార్ హీరోలు తమ ఆలోచనా విధానాన్ని పూర్తిగా మార్చు కుంటున్నారు. రొటీన్ మాస్ మసాలా పాత్రల కంటే వయసుకు –ఇమేజ్‌కు సరిపోయే విభిన్నమైన, ప్రయోగా త్మకమైన కథల వైపు అడుగులు వేస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం బాబీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రంలో ఒక టీనేజ్ అమ్మాయికి తండ్రిగా నటిస్తుండటం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. హీరో కేంద్రంగా సాగే కథలనే కాకుండా బలమైన భావోద్వేగాలు ఉన్న ఇలాంటి పాత్రలను ఒప్పుకుంటూ మెగాస్టార్ తనలోని పరిణతి చెందిన నటుడిని ప్రేక్షకులకు పరిచయం చేస్తున్నారు. అలాగే విక్టరీ వెంకటేష్ వయసుకు తగ్గ పాత్రలు చేయడంలో ఎప్పుడూ ముందుంటారు. కథలో దమ్ముంటే చాలు క్రేజీ మల్టీస్టారర్ సినిమాలు చేయడానికి.. తోటి హీరోల చిత్రాల్లో ప్రత్యేక పాత్రలు పోషించడానికి ఆయన వెనుకాడరు. గతంలోనే చిరంజీవి చిత్రంలో చిన్న అతిథి పాత్రలో మెరిసిన వెంకటేష్.. ప్రస్తుతం కళ్యాణ్ రామ్‌తో కలిసి భారీ మల్టీస్టారర్ ప్రాజెక్టులో నటిస్తున్నారు. స్టార్ ఇమేజ్ పక్కన పెట్టి కథకు ప్రాధాన్యత ఇవ్వడం ఎలాగో వెంకటేష్ తన కెరీర్ ప్లానింగ్‌తో నిరూపిస్తున్నారు. కింగ్ నాగార్జున సరికొత్త వర్సిటాలిటీని చూపిస్తూ దూసుకుపోతున్నారు. గత ఏడాది రజనీకాంత్ –కూలీ– సినిమాలో పవర్‌ఫుల్ విలన్‌గా నటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. అంతకు ముందు ధనుష్‌తో కలిసి –కుబేర– చిత్రంలో నటనకు ప్రాధాన్యమున్న పాత్రను పోషించారు. కథ డిమాండ్ చేస్తే నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలు చేయడానికి కూడా తాను సిద్ధమేనని నాగ్ నిరూపించారు. ఇదే ఊపులో నాగ్ ప్రతిష్టాత్మక 100వ సినిమాలో సైతం వయసుకు తగ్గ, హుందాగా ఉండే పాత్రలోనే కనిపించనున్నట్లు సమాచారం. ఈ ట్రెండ్ తెలుగు పరిశ్రమకే పరిమితం కాలేదు. మిగిలిన సౌత్ ఇండస్ట్రీలలోనూ ఇది బలంగా కనిపిస్తోంది. కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ వరుసగా సపోర్టింగ్ రోల్స్ చేస్తున్నారు. తాజాగా రిలీజ్ అయిన –పెద్ది– చిత్రంలో సందడి చేయగా –అభిషన్ జీవన్– అనే సినిమాలో హీరో తండ్రి పాత్రకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మాలీవుడ్ లెజెండ్ మోహన్ లాల్ తెలుగులో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న మెగా 158 ప్రాజెక్టులో భాగం కావడం తెలిసిందే. అలాగే లోక నాయకుడు కమల్ హాసన్ –కల్కి– చిత్రంలో సుప్రీం యాస్కిన్‌గా నెగెటివ్ రోల్‌లో అలరించడం తెలిసిందే . ఇలా సీనియర్ హీరోలు తీసుకుంటున్న కొత్త నిర్ణయాలు అటు చిత్ర పరిశ్రమకు.. ఇటు వారి వ్యక్తిగత కెరీర్‌కు ఎంతో మేలు చేస్తోంది. హీరోల వయసును దాచిపెట్టి బలవంతంగా కమర్షియల్ కథలు రాయాల్సిన అవసరం దర్శకులకు తప్పుతుంది. దీంతో వినూత్న కథలు పుట్టుకొస్తున్నాయి.

# మృణాల్ ఠాకూర్ కూడా తప్పు చేస్తోందా?

టాలీవుడ్‌లో ఒక హీరోయిన్‌కు క్రేజ్ రావడం ఎంత కష్టమో? దాన్ని నిలబెట్టుకోవడం అంతకంటే కష్టం. టాలీవుడ్‌లో ఒక హీరోయిన్‌కు క్రేజ్ రావడం ఎంత కష్టమో? దాన్ని నిలబెట్టుకోవడం అంతకంటే కష్టం. –సీతారామం– సినిమాతో తెలుగు ప్రేక్షకుల గుండెల్లో సీతగా చెరగని ముద్ర వేసుకున్న మృణాల్ ఠాకూర్ ఆ తర్వాత –హాయ్ నాన్న– వంటి చిత్రాలతో ప్రేక్షకులకు మరింత దగ్గరైంది. నటనకు ప్రాధాన్యమున్న పాత్రలను ఎంచుకుంటూ టాలీవుడ్‌లో స్టార్ హోదా వైపు అడుగులు వేసిన బ్యూటీ ప్రస్తుతం తీసుకుంటున్న నిర్ణయాలు చిత్ర పరిశ్రమలో చర్చనీయాంశంగా మారుతున్నాయి. తెలుగులో వరుసగా వస్తోన్న క్రేజీ ఆఫర్లను మృణాల్ కాదనుకుంటోందనే వార్తలు ఫిలిం నగర్ వర్గాల్లో వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో చాలామంది మహానటి కీర్తి సురేష్ కెరీర్ గ్రాఫ్‌ను గుర్తు చేసుకుంటున్నారు. కీర్తి సురేష్ కూడా ఒకప్పుడు టాలీవుడ్‌లో టాప్ పొజిషన్‌లో ఉండి ఆ తర్వాత ఇతర భాషలపై దృష్టి పెట్టడం .. సరైన పాత్రలు ఎంచుకోకపోవడం వల్ల వెనుకబడ్డారన్నది కాదనలేని నిజం. తాజాగా మృణాల్ ఠాకూర్ కూడా అదే తప్పు చేస్తోందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చేతికి వచ్చిన మంచి ప్రాజెక్టులను వదులుకుంటూ బాలీవుడ్ వైపు.. ఇతర ప్రాజెక్టుల వైపో మొగ్గు చూపడం వల్ల టాలీవుడ్ మేకర్స్ ప్రత్యామ్నాయాల వైపు చూసే అవకాశం లేకపోలేదు అన్నది అంతే వాస్తవం. మృణాల్ ఠాకూర్ మూలాలు బాలీవుడ్‌లో ఉండటం వల్ల ఆమెకు హిందీ చిత్ర పరిశ్రమపై మక్కువ ఉండటం సహజమే. అయితే అక్కడ సక్సెస్ రేట్ కంటే తెలుగులో ఆమెకున్న



సక్సెస్ రేట్ – క్రేజ్ చాలా ఎక్కువ. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా నటనకు ప్రాధాన్యమున్న పాత్రలు ఇక్కడ లభిస్తున్నా? ఆమె కొన్ని భారీ చిత్రాల ఆఫర్లను తిరస్కరిస్తుంది. బాలీవుడ్‌లో బిజీ అవ్వాలనే ప్రయత్నంలో ఇక్కడి స్టార్ హీరోల ప్రాజెక్టులను వదులుకోవడం లాంగ్ రన్‌లో ఆమె కెరీర్‌పై ప్రభావం చూపే ప్రమాదం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో హీరోయిన్ల కొరత లేదు. ప్రతి ఏటా కొత్త ముఖాలు ఇండస్ట్రీలోకి వస్తూనే ఉన్నాయి. శ్రీలీల, భాగ్యశ్రీ బోర్సే వంటి క్రేజీ భామలతో పాటు మరికొందరు ఉత్తరాది సుందరీలు టాలీవుడ్‌పై జెండా పాతేందుకు సిద్ధంగా ఉన్నారు. ఒక వైపు సీనియర్ స్టార్ హీరోలు.. మరోవైపు యంగ్ హీరోలు కొత్త ఆప్షన్ల వైపు మొగ్గు చూపు తున్నారు. ఇలాంటి పోటీ ఉన్న సమయంలో వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోకపోతే ఆ స్థానాన్ని వేరొకరు భర్తీ చేయడానికి ఎంతో సమయం పట్టదు. ప్రస్తుతం ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో టాలీవుడ్ మార్కెట్ ప్రతిష్టాత్మకమైనది.


# 'కొరియన్ కనకరాజు' రిలీజ్ పై కొత్త రూమర్ ?




మెగా హీరో వరుణ్ తేజ్ హీరోగా మేర్లపాక గాంధీ దర్శకత్వంలో 'కొరియన్ కనకరాజు' సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో వరుణ్ తేజ్ సరసన యంగ్ బ్యూటీ రితికా నాయక్ హీరోయిన్ గా నటిస్తోంది. ఇక ఇప్పటివరకు ఈ సినిమా నుంచి విడుదలైన ఈ చిత్ర టీజర్ మరియు పాటలకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. ఐతే, తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమా 2026 ఆగస్టు 7న విడుదల కానుందట. జూన్ మూడవ వారంలో ఈ చిత్రానికి సంబంధించిన ఒక కొత్త గ్లింప్స్ కూడా విడుదలయ్యే అవకాశం ఉందట. కాగా ఈ ప్రాజెక్ట్‌ను యువి క్రియేషన్స్ మరియు ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ చిత్ర సంగీతాన్ని ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ సమకూరుస్తున్నారు. అన్నట్టు, ఈ సినిమాలో వరుణ్ తేజ్ కనకరాజు పాత్రలో కనిపించబోతున్నారు. ఇక ఆ మధ్య విడుదలైన గ్లింప్స్‌లో వరుణ్ తేజ్ 'నేను తిరిగొచ్చేశా' అంటూ కొరియన్ భాషలో చెప్పడం ఆకట్టుకుంది.

# 'పెద్ది'కి అగ్ని పరీక్ష.. రిస్క్ ని అధిగమిస్తుందా?

టాలీవుడ్ కి ఎంతో అవసరమైన కీలక హిట్ ని మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ తన అవైటెడ్ చిత్రం 'పెద్ది' తో అందించాడు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా కొన్ని కీలక ప్రాంతాల్లో అయితే పెద్ది రన్ మైండ్ బ్లాక్ చేస్తుంది. అయితే ఇదంతా వీకెండ్ వరకు స్ట్రాంగ్ హోల్డ్ లో నే కొనసాగింది. కానీ అస్సలు అగ్ని పరీక్ష ఇక నుంచి మొదలవుతుంది అని చెప్పాలి. ఎలాంటి సినిమా అయినా కూడా వర్కింగ్ డే సోమవారం నుంచి డ్రాప్స్ చూడడం అనేది గ్యారెంటీ కానీ అది ఏ రేంజ్ లో ఉంటుంది అనేది ముఖ్యమైన పాయింట్. ఈ రోజుల్లో కూడా సినిమా రన్ అయ్యింది అంటే అప్పుడు అది బ్లాక్ బస్టర్ లెక్క లోకి వస్తుంది. ఇప్పుడు పెద్ది ముందు దీనితో పాటుగా మరో రిస్క్ తో కూడిన సవాలు దాటాల్సి ఉంది.



మొదటి వీకెండ్ జనం బాగానే చూసేసారు కానీ చాలామంది సోమవారం నుంచి టికెట్ ధరలు సాధారణ రేటుకి వస్తాయని భావించారు. కానీ ఏపీ, తెలంగాణ రెండు రాష్ట్రాల్లో కూడా రేట్లు మారలేదు.

సో వీక్ డేస్ లో కూడా అదే భారీ ధరలతో జనం చూడాలి అంటే కొంచెం కష్టమే అనుకోవాలి.

సో పెద్ది దీనిని అధిగమిస్తుందా లేదా అనేది చూడాల్సిందే.

# లింక్ చేయడమే కాదు.. అంచనాలూ ఓదెల అందుకుంటాడా?



నేచురల్ స్టార్ నాని హీరోగా, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న ది ప్యారడైజ్ పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. నేచురల్ స్టార్ నాని హీరోగా, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న ది ప్యారడైజ్ పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. దసరా తర్వాత ఆ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో ఆడియన్స్ లో మంచి ఆసక్తి నెలకొంది. అయితే ఆ సినిమాకు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో కొన్ని రోజులుగా వైరల్ అవుతోంది. అదేంటంటే ది ప్యారడైజ్ క్లైమాక్స్ లో మెగాస్టార్ చిరంజీవి కనిపించబోతున్నారనే ప్రచారం. ప్రస్తుతం దీనిపై ఎలాంటి అఫీషియల్ అనౌన్స్మెంట్ లేకపోయినా.. సోషల్ మీడియాలో ఆ టాక్ గట్టిగా వినిపిస్తోంది. ముఖ్యంగా శ్రీకాంత్ ఓదెల నెక్స్ట్ మూవీ చిరంజీవితో చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించడంతో ఆ ఊహాగానాలకు మరింత బలం చేకూరింది. ది ప్యారడైజ్ స్టోరీ చిరంజీవి సినిమాతో లింక్ చేసే ప్రయత్నం జరుగుతోందని ప్రచారం సాగుతోంది. ఇటీవల ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో సినిమాటిక్ యూనివర్స్ ల ట్రెండ్ పెరుగుతోంది. ఒక సినిమాలో రోల్స్ లేదా ఇన్సిడెంట్లను మరో సినిమాతో లింక్ చేస్తూ దర్శకులు కొత్త వరల్డ్ ను క్రియేట్ చేస్తున్నారు. ఆ ప్రాసెస్ ప్రేక్షకుల్లో ఆసక్తి పెంచడమే కాకుండా, తర్వాత ప్రాజెక్టులపై కూడా భారీ హైప్ తీసుకొస్తోంది. అదే ఫార్మాట్ ను శ్రీకాంత్ ఓదెల కూడా ఫాలో అవకాశం ఉందని తెలుస్తోంది. ది ప్యారడైజ్ క్లైమాక్స్ లో చిరంజీవి పాత్రకు చిన్న పరిచయం ఇచ్చి, తర్వాత ఆయనతో చేసే సినిమాకు స్ట్రాంగ్ పిల్లర్ వేయాలనే ఆలోచనలో దర్శకుడు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఒకవేళ అదే నిజమైతే, టాలీవుడ్ లో మరో పెద్ద సినిమాటిక్ యూనివర్స్ కు శ్రీకారం చుట్టినట్లే అవుతుంది. ఇప్పటికే కొన్ని యూనివర్స్ లు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ పొందిన నేపథ్యంలో, శ్రీకాంత్ ఓదెల ప్రయత్నం ఎలా ఉంటుందన్న ఆసక్తి కూడా పెరుగుతోంది. అయితే ఇక్కడ అసలు ప్రశ్న మాత్రం ఒక్కటే. ఇలాంటి లింకులు, క్యామియోలు, యూనివర్స్ కాన్సెప్టులు ప్రేక్షకుల్లో ఆసక్తి పెంచగలవు. కానీ చివరకు సినిమాను నిలబెట్టేది కంటెంట్ మాత్రమే.

Published & Owned by CHERUKU UPENDAR on behalf of HAMSA PUBLICATIONS,Pulblished at H.No:7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR,ABDULLAPURMET MANDAL,Hayanthnagar,Rangareddy District/Hyderabad City,Telangana-Pin:501505. Printed by RATNA GRAPHICS at H.No.2-3-703/7,Tirumala Nagar Colony,Police Lane,Amberpet, Hyderabad-500 013 Telangana.Editor: CHERUKU UPENDAR E-mail:prabhathasuryudueditor@gmail.com PRGI Reg No:TGTEL/25/A0555